తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

శుక్రవారం

13 జూన్ 2025

పేజీలు : 10

Follow :



## ఆశలు రేకితిస్తున్న.. రుతు పవనాలు

- ఆశలు రేకిస్తున్న రుతుపవనాలు
- మెట్ట పంటల పట్ల రైతుల మక్కువ
- ప్రాజెక్టులు నిండితేనే పాలమూరుకు పచ్చదనం
- సకాలంలో కాలువలు పారేనా..!

**వనపర్తి, జూన్12 (జనం సాక్షి):**
నైరుతి రుతు పవనాలు కేరళను తాకాయని, ఈ నెల మొదటి వారంలో తెలంగాణకు చేరుతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో రాష్ట్రంలోని రైతుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తం అవుతున్నాయి.సగటు వర్షపాతం పడకున్నా కృష్ణా, తుంగభద్ర నదులకు వరదలొస్తేనే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని జూరాల,నెట్టెంపాడు, భీమా శ్రీశైలం ప్రాజెక్టులు నిండే వీలున్నందున కర్ణాటక, మహారాష్టాల్లో పడే వానల కోసం ఈ ప్రాంత రైతులు ఎదురు చూస్తున్నారు. గతేడాది వర్షాలు సకాలంలో లేనందున పెద్ద మొత్తంలో పంటలు నష్టపోయారు. కాలువలే సాగునీటికి ఆధారమైనందున పైతట్టు ప్రాంతాల్లో అధికంగా వరదలు రావాలని వరుణ దేవుణ్ణి ప్రార్థిస్తున్నారు. కాని ఈ సంవత్సరం వర్షాలు ముందస్తుగా పడుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు పంచాంగ కర్తలు వెల్లడించండంతో అన్నదాతల్లో ఆశలు చిగురించాయి.

**మెట్ట పంటలకు దుక్కులు సిద్ధం...**
రోహిణి కార్తెలో విత్తనాలు వేస్తే పంటలు అధికంగా పండుతాయన్న నమ్మకం ఉండడంతో రైతులు దుక్కులు ఇప్పటికే సిద్ధం వేశారు .ఈ నెల 7వ తేదీన ప్రారంభమైన మృగశిర కార్తెలో కూడా పదునుపాటి వానలు తరుచుగా కురుస్తుండడంతో మెట్ట పంటలైన జొన్నలు, పప్పుధాన్యాలు, మొక్కజొన్న, పత్తి, ఆముదాలను వేయడానికి సన్నద్ధం అయ్యారు.వరి నాట్ల కోసం కూడా తుకాలు పోయడానికి నారు మళ్ళు ఏర్పాట్లు చేసుకుంటు న్నారు. ఇందుకోసం విత్తనాలు, ఎరువులను స్టాక్ చేసుకోవడానికి డీలర్ షాపుల వద్ద బారులు తీరుతున్నారు. గతంలో నాసి రకం విత్తనాల వల్ల నష్టపోయిన రైతులు నాణ్యమైన వాటి కొరకు వెతుకుతున్నారు. తెలంగాణ రాష్ట్ర సీడ్ కార్పోరేషన్ ద్వారా అమ్మే సబ్సిడీ విత్తనాల కోసం ఎదురు చూస్తున్నారు.

**సకాలంలో రైతు భరోసా సాయం అందేనా..**
ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో వ్యవసాయ పెట్టుబడుల కొరకు ఎకరానికి 15 వేల రూపాయల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న రైతు భరోసా సాయం ఈ సారైనా సకాలంలో ఇస్తారా అన్న మీమాంస ఏర్పడింది .గతేడాది వానాకాలం పంటపెట్టుబడిని ప్రభుత్వం ఇవ్వనందున అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భంలో రైతులు పెట్టుబడి సహాయం కోసం ఎరువులు విత్తనాలతో పాటు ఇతర వ్యవసాయం ఖర్చులకోసం వడ్డీ వ్యాపారులను

## ప్రభుత్వ బడులోనే నాణ్యమైన విద్య

- పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి
- ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఉన్నాయి
- అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ విద్య
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి ప్రతినిధి జూన్ 12 (జనం సాక్షి) :** జిల్లాలోని అన్ని గ్రామాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం అందోల్ మండలం నేరడి గుంట, వట్టిపల్లి మండలం గట్టుపల్లిలో నిర్వహి ంచిన అంగన్వాడి బాట బడిబాట కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా గ్రామ పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో 1249 ప్రభుత్వ పాఠశాలలో ఉన్నట్లు వీటిలో నైపుణ్యం గల 5248 మంది ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. వీటితోపాటు జిల్లాలో బాలికల కోసం ప్రత్యేకంగా22 కస్తూరిబా పాఠశాలను, పది ఆదర్శ పాఠశాలలు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనరునాటి గురుకుల పాఠశాలలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మెరుగైన వసతుల కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు ప్రీ ప్రైమరీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, శిశు సంక్షేమ శాఖ అధికారిని ( పిడి) లలితా కుమారి మెప్మా గీత, ఆర్డిఒ పాండు, మార్కెటింగ్ చైర్మన్ జగమోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం

**- 14న జాతీయ లోక్ అదాలత్ - కక్షిదారులు సద్వినియోగించుకోవాలి**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత**

**గద్వాల నడిగడ్డ, జూన్ 12 (జనం సాక్షి)**
పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను గద్వాల జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎన్.ప్రేమలత అన్నారు.



గురువారము తన ఛాంబర్‌లో ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వి.శ్రీనివాస్‌తో కలిసి జాతీయ లోక్ అదాలత్‌పై విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు. ఈ నెల 14న గద్వాలలోని న్యాయస్థాన ప్రాంగణంలో లోక్‌అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ పద్దతిలో క్రిమినల్ కేసులు, అన్నిరకాల సివిల్ కేసులు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని తమ సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు. రాజీ కుదిరితే,చెల్లించిన కోర్టు రుసుము కోర్టు ఫీజు తిరిగి చెల్లించబడుతుందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలంతా తమ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకొని శాంతియుతంగా, సంతోషంగా జీవించాలని ఆమె కోరారు.

## 37 లక్షల మొక్కలు పంపిణీకి సిద్ధం

- ఒకటవ తరగతి విద్యార్థులకు ఏఐ ప్రత్యేక శిక్షణ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**తూప్రాన్ జూన్ 12( జనం సాక్షి):**
ఈ సంవత్సరం వన మహెూత్సవంలో భాగంగా 37 లక్షల మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉన్నాయని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మనోహరాబాద్ మండలం ఐటీసీ పరిశ్రమలో ఏర్పాటు చేసిన వనమహెూత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ పర్యావరణ పరిరక్షణ ఒక్కరి బాధ్యతని ప్రతి శాఖ అధికారులు సమన్వ యంతో యుద్ధ ప్రాతిపదికన మొక్కలు నాటాలని సూచించారు. చెట్లు నరికితే కటిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వన మహెూత్స వంలో అన్ని రకాల శాఖల అధికారులు పారి శ్రామిక ప్రాంతాలు పాల్గొని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయా లని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచిం చారు. వన మహెూత్సవం సందర్భంగా గురు వారం నాడు ఆయన మెదక్ జిల్లా మనోహర బాద్ మండల పరిధిలోని ఐటీసీ పరిశ్రమలో 1000 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఫారెస్ట్ అధికారుల సమన్వయంతో మొక్కలు నాటా లు అన్నారు. అడవులను కాపాడే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. జిల్లాలో 37 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.అన్ని రకాల శాఖల అధికారులు పారిశ్రామిక వేత్తలు ఈ కార్యక్రమంలో భాగం కావాలని సూచించారు. చెట్లను నరికితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కటినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సదరు అధికారులు పట్టించుకోకపోతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

**ఒకటవ తరగతి విద్యార్థులకు ఏఐపై శిక్షణ**
అనంతరం రంగయ్యపల్లి పాఠశాలలో జిల్లా కలెక్టర్ సందర్శించి పాఠ్య పుస్తకాలను అందజే శారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభు



త్వ పాఠశాలలో ఒకటవ తరగతి విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్( ఏఐ) పై ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. తరగతులు 50 మంది విద్యార్థుల కు పైగా ఉండే విద్యార్థులకు లాప్ టాప్‌లు అందజేస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఏకి మంచి డిమాండ్ ఉంటుందని ఇప్పటినుండి విద్యార్థులకు శిక్షణ ఉన్నట్లు చెప్పారు. విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసి పాఠశాలను తనికి చేసి వసతుల గురించి అడిగి తెలుసుకు న్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ అనంతరం అధికారులతో ఉపాధ్యా యులతో సమావేశం నిర్వహించారు. అనం తరం రంగాయిపల్లిలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సును సందర్శించి అధి కారులను వాకబు చేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీఓ జయ చంద్ర రెడ్డి ఐటీసీ పరిశ్ర మ యజమానులు, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీడీఓ కృష్ణ మూర్రి,ఆర్ఐ దిక్షిత్, ఐటీసీ కంపెనీ సిబ్బంది, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కోలుకోవాలని పూజలు

**కొమురవెల్లి, జూన్ 12 (జనం సాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో గాయపడి యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి తొందరగా కోలుకోవాలని కొమురవెల్లి మండల బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న గంగరేణు చెట్టుకు బిఆర్ఎస్వీ నాయకులు ఏర్పుల మహేష్ ముడుపు కట్టారు. జనగామ అభివృద్ధి, సంక్షేమ కోసం అనునిత్యం కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డికి శ్రీ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి, జనగామ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోని ప్రజాక్షేత్రంలోకి వచ్చి జనగామ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని ఆ మల్లికార్జున స్వామిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల బిఆర్ఎస్వీ పార్టీ నాయకులు కొండ శ్రీధర్, గౌటె రవి, గజ్జె వెంకటేష్, ముక్కు విరాట్ బాబు, లింగంపల్లి అజయ్, మ్యాకల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చేయూత



**నంగునూర్,జూన్ 12,(జనం సాక్షి)**
నంగునూరు మండలం తిమ్మాయిపల్లి మధిర గ్రామం భాషా గూడెం గ్రామానికి చెందిన చెట్టబోయిన గణేష్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ 3వ తేదిన మరణించారు. వారిది నిరుపేద కుటుంబం కావున తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రంగధాం భాను మిత్రులందరికీ సహకారంతో 50 కిలోల బియ్యం, వాటర్ గ్లాస్,పాకెట్స్ ఇస్తారాకు కట్టలు 800/- నగదు మృతుని కుటుంబాన్ని పరామర్శించి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో రంగధాం భాను జంగిటి సంజీవ్ కలకుంట్ల యాదగిరి జంగిటి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన జడ్పీ మాజీ చైర్పర్సన్ సరితమ్మ

**మల్దకల్, జూన్ 12 (జనంసాక్షి)**
మండల పరిధిలోని పావనంపల్లి గ్రామానికి చెందిన తెలుగు పరుశరాముడు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన విషయం తెలుసుకున్న గురువారము జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు చరవాణిలో మాట్లాడి విద్యుత్ షాక్ మృతి చెందిన మృతుడి కుటుంబానికి ప్రభుత్వ బెనిఫిట్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్, డి.ఆర్.శ్రీధర్, టిఎన్ఆర్ జగదీష్, పాతపాలెం ఆనంద్ గౌడ్, అరగిద్ద బాలకృష్ణ నాయుడు, దడవాయి నర్సింహులు, చేపల చిన్న, ఓబులోనిపల్లి పరుశరాముడు, పావనంపల్లి రామాంజనేయులు తదితరులు ఉన్నారు.



# ఘనంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం



**మల్దకల్, జూన్12 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జయశంకర్ బడిబాట 2025-26 షెడ్యూల్ లో భాగంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్ తల్లిదండ్రులతో మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాల్సిందిగా కోరారు. పెద్దలు పొలం బాట పిల్లలు బడిబాట పట్టాలని కోరారు. ఆరు నుంచి 14 సంవత్సరాలు వయస్సు గల విద్యార్థులకు ఉచిత నిర్బంధ విద్య అమలు జరుగుతుంది కాబట్టి విద్యార్థులను బాల కార్మికులుగా మార్చకుండా పాఠశాలకు క్రమం తప్పకుండా పంపాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరైనప్పుడే పాఠ్యాంశాలపై పట్టు సాధిస్తారని, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహి ంచే తల్లిదండ్రుల ఉపాధ్యాయులు సమావేశానికి హాజరు కావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు నూతన పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫార్మ్స్, తరగతి వారీగా ఫ్రీ నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఏ పీసీ చైర్మన్ సుజాత, ఏపీఎం నరహరి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు, చట్టాలపై అవగాహన



**మఖ్తల్, జూన్ 12 (జనంసాక్షి)**
ప్రపంచ బాల కార్మికుల వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మక్తల్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ బాలల హక్కులు, బాలల చట్టాల గురించి వివరించారు. బాలకార్మిక చట్టం, విద్యా హక్కు చట్టం, లైంగిక నేరాల నుండి పిల్లలకు రక్షణ కల్పించే చట్టం తదితర వాటిపై అవగాహన కల్పించారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం విజయ్ కుమార్, సిడిపిఓ సరోజిని, సూపర్వైజర్ అరుణ, విజన్ ఎన్జీవో డిస్టిక్ కోఆర్డినేటర్ చాపల రవి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## సామజిక సేవ ఎన్‌సీసీ బాధ్యత

**- ఎన్ సీసీ ఆధ్వర్యంలో స్వచ్ఛ పాఠశాల - ఎన్ సీసీ కేర్ టేకింగ్ ఆఫీసర్ లక్ష్మణ్**



**మక్తల్, జూన్ 12 (జనంసాక్షి)**
సామజిక సేవ ఎన్‌సీసీ బాధ్యతని ఎన్‌సీసీ కేర్ టేకింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ అన్నారు. మక్తల్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో స్వచ్ఛతా కార్య క్రమం నిర్వహిం చారు. ఎన్‌సీసీ క్యాడేట్స్ పాఠశాలలో పేరుకు పోయిన చెత్తను శుభ్రం చేశారు. అనవసరంగా పెరిగిన మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఎన్ సీసీ కేర్ టేకింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ సామజిక సేవ ఎన్‌సీసీ బాధ్యత అన్నారు. బాల్యదశ నుండే విద్యార్థులలో సేవగుణం పెంపొందేం దుకు, సామాజిక బాధ్యతను పెంచేందుకు నిక్ దోహదపడుతుం దన్నారు. ఫలితంగా దేశసేవా భావనను చిన్నతనం నుండే అలవరుచుకునే అవకాశం చిన్నతనం ఏర్పడుతుంది. గతంలో ఎన్ సీసీ యూనిట్ ఆధ్వర్యంలో యాంటి డ్రగ్స్‌పై ర్యాలీ నిర్వహించి, ప్రజలలో చైతన్యం కలిగించే ప్రయత్నం చేయడం జరిగిందని తెలిపారు. ఈ రకంగా విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీ ప్రధాన భూమిక పోషిస్తుందని లక్ష్మణ్ (సిటివొ) తెలిపారు.





# రోడ్డు ప్రమాదాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



**మక్తల్, జూన్ 12 (జనంసాక్షి)**
మక్తల్ మండలంలోని బొందలకుంట గ్రామ స్టేజి వద్ద తెల్లవారుజామున 167 జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుండి వోల్వో బస్సు ఢీకొనడంతో 18 మందికి గాయాలు అయినందున జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ సంఘటన స్థలానికి వెళ్లి రోడ్డు ప్రమాదం జరిగిన విధానాన్ని పరిశీలించి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వోల్వ బస్సు కర్ణాటకలోని శివమొగ్గ నుండి హైదరాబాద్ వెళ్తుండగా మక్తల్ మండలం బొందలకుంట గ్రామ స్టేజ్ దగ్గర లారీ రిపేరు నిమిత్తం ఆగి ఉన్నందున హైవే పెట్రోలింగ్ పోలీసులు లారీని గమనించి అక్కడ కోన్స్ అడ్డుగా ఏర్పాటు చేయడం జరిగిందని అయినా బస్సు డ్రైవర్ వేగంగా, నిర్లక్ష్యం వల్ల వర్షం పడినందున రోడ్డు ప్రమాదం జరిగిందని తెలిపారు. జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో రివ్యూ మీటింగ్స్ నిర్వహించి ఎక్కడెక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి అక్కడ సైన్ బోర్డ్స్ , డంబుల్ ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు, రేడియం స్టిక్కర్లు వేయించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ శాఖ తరపున బారి కేడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అయినా అనుకోకుండా అక్కడ కూడా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని పూర్తి స్థాయిలో నివారించడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రధాన రహదారిపై వాహనాలు నిల్పకుండా హైవే పెట్రోలింగ్ పోలీసులు, లోకల్ పోలీసులు నిరంతరం హైవేపై పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉంటారని వాహనదారులు సాధ్యమైనంతవరకు రోడ్డు ప్రక్కల ఉన్న ఖాళీ స్థలంలో వాహనాలన్నీ నిల్పాలని కోరారు. అనుకోకుండా వాహనాల రిపేరు ఏర్పడిన రోడ్డుపై తగిన సూచికలను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమా దాలు నివారించాలని అధికారులకు తెలియజేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఎస్పీతో పాటు మక్తల్ సీఐ రాంలాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఉన్నారు.

# బిల్లులు రాలేదని సర్కార్ బడికి తాళం

- ఘటనా స్థలానికి చేరుకుని అధికారులతో మాట్లాడిన ఎస్సై నీరేష్
- డీఈవో హామీతో తాళం తీసిన కాంట్రాక్టర్





**చేర్యాల జూన్ 12 (జనంసాక్షి) :** పాఠశాల అభివృద్ధి కోసం చేసిన పనులకు బిల్లులు రాలేదని ఓ కాంట్రాక్టర్ పాఠశాల ప్రారంభం రోజే గేట్ కు తాళం వేసిన ఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని ఆకునూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడ్పిహెచ్ఎస్ లో గత రెండు సంవత్సరాల క్రితం పాఠశాల అభివృద్ధికి మన ఊరి మన బడి నిధుల కింద నూతన డైనింగ్ హాల్, టైల్స్, ఎలక్ట్రిషన్ వర్క్ ల పని చేసిన బిల్లులు రూ. 8.50 లక్షలు రావాలని అనేకసార్లు జిల్లా స్థాయి అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ బిల్లులు మంజూరు చేయలేదని, అధికారుల నిర్లక్ష్యంతోనే చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొందని మాజీ ఎస్ఎంసీ చైర్మన్, కాంట్రాక్టర్ కోతి దాసు వాపోయాడు. ఈ విషయంపై గురువారం పాఠశాలలు పున:ప్రారంభం రోజు హై స్కూల్ ప్రధాన గేట్ కు తాళం వేసినట్లు తెలిపారు. ఈ సంఘటనపై చేర్యాల ఎస్సై పి. నీరేష్ పాఠశాలకు చేరుకొని ఆరా తీసి వెంటనే డీఈఓ, ఏసిపిలతో మాట్లాడించి సర్దుచెప్పడంతో తాళం తీశారు.



## ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యనభ్యసించాలి

- ఎంఈఓ ఆంజనేయులు

**కొత్తపల్లి జూన్ 12 (జనం సాక్షి)**

విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యనభ్యసించాలని ఎంఈఓ ఆంజనేయులు అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారము నాడు ఉదయం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యను విద్యార్థులకు బోధించబడుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా బోధించబడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై అవగాహన కల్పించారు. అంతకుముందు ఎంఈఓ కార్యాలయము నుండి బ్యానర్ తో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ శేఖర్ రెడ్డి, విజయ్, దేవేంద్రప్ప, భీమ్సేన్, నగేష్, శ్రీనివాస్, వెంకట్ రాములు, ఆనందం, రామకృష్ణ, హన్మంతు, పీడీ కతలప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండ్ల మంజూరి పత్రాలు అందజేత



**చిలప్ చేడ్,12జూన్ జనంసాక్షి :** మండలంలోని చిట్కూల్ గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరి పత్రాలను అందజేసిన పంచాయతీ సెక్రెటరీ తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు విట్టల్ రెడ్డి, తార విష్ణువర్ధన్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ సుభాష్ రెడ్డి లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేశారు. పంచాయతీ కార్యదర్శి తిరుపతి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు విట్టల్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ సుభాష్ రెడ్డి, సీనియర్ నాయకులు తారా విష్ణువర్ధన్ రెడ్డి,గొలుసు గారి భూమయ్య, కిష్టారెడ్డి,ఖలీల్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## జలమయమైన జడ్చర్ల పట్టణం

- నేతాజీ చౌరస్తా వద్ద ట్రాఫిక్ జామ్ - ఘటన స్థలానికి వెంటనే చేరుకున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

భారీ వర్షంలో తడుస్తూనే పరిస్థితి సమీక్షిస్తూ ట్రాఫిక్ ను నియంత్రించిన ఎమ్మెల్యే

- రోడ్లపై వర్షపు నీటి వరద - డ్రైనేజీ సమస్యలపై చర్యలు తీసుకుంటాం : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, జూన్ 12 (జనం సాక్షి):**



జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో గురువారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. కురిసిన భారీ వర్షం కారణంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ చౌరస్తా వైపు వెళ్లే ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు చేరడంతో వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తక్షణమే ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, వరద నీటిని రహదారికి పక్కకు మళ్లించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అంతేకాక ట్రాఫిక్ నియంత్రణలో స్వయంగా పాల్గొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నల్లకుంట చెరువుకు నీరు చేరే ప్రధాన కాల్వలను పూడ్చి వేయడంతో పాటు, పట్టణ డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యంగా నిర్వహించిన ఫలితంగా ప్రతి సారి వర్షంలో జడ్చర్లలో ఈ సమస్యలు తలెత్తుతున్నాయని విమర్శించారు. ఇలా ఉండకూడదనే ఉద్దేశంతో తాను ఎమ్మెల్యే అయ్యాక పట్టణంలో వర్షపు నీరు నిలవకుండా, సజావుగా వెళ్లిపోడానికి అవసరమైన స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ నిర్మించేందుకు రూ.14 కోట్లు మంజూరు చేయించానని తెలిపారు. దీనికి సంబంధించి టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందనీ, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో సిఐ కమలాకర్, నాయకులు రవిశంకర్ తదితరులు ఉన్నారు.





## 'నాలుగు నెలలైన కూలీ డబ్బులు రాలే'



**శివ్వంపేట జూన్ 12 జనంసాక్షి :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసి నాలుగు నెలలైనా మాకు కూలీ డబ్బులు ఇంతవరకు రాలేదని, పలువురు కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తూ, గురువారం శివ్వంపేట మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలైన తర్యా, రెడ్యా, రుకాలి, బుజ్జి, లలితలు మాట్లాడుతూ రూప్లాతాండ గ్రామ పంచాయతీ పరిధిలోని పాండ్య తండాకు చెందిన మేము గత నాలుగు నెలల క్రితం ఉపాధి హామీ పథకంలో ఒక్కొక్కరం 5 వారాలపాటు పనిచేసిన ఇంతవరకు కూలీ డబ్బులు చెల్లించలేదన్నారు. జీవనోపాధి కోసమే ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా మాకు పని కల్పిస్తే, ఎన్ఆర్ఈజీఎస్ మండల అధికారుల నిర్లక్ష్యం మూలంగా తమకు కూలీ డబ్బులు రూపాయి కూడా రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి, మాకు న్యాయం చేసి కూళీ డబ్బులు తక్షణమే చెల్లించాలని వారు కోరారు.

## ముడుమాల్‌లో ఘనంగా ఏరువాక ఉత్సవాలు

**కృష్ణ, జూన్ 12 (జనం సాక్షి):**



మండలం ముడుమాల్ గ్రామంలో గురువారం రైతులు ఘనంగా ఏరువాక పండుగ ఉత్సవాలు జరుపుకున్నారు. ఎద్దులను విశేష అలంకరణ చేసి పురవీధుల గుండా ఊరేగిస్తూ దేవాలయం వరకు చేరుకున్నారు. ఎద్దుల పరిగెత్తు పోటీలు నిర్వహించారు. అనంతర ఏరువాక తాడు తెంచి కొబ్బర ఆకులు శుభ సూచకంగా రైతులు ఇళ్లకువతిసుకెల్లారు. ఈ వేడుకల్లో రైతులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు ఘనస్వాగతం



**చిలప్ చేడ్,12జూన్ జనంసాక్షి :**

పాఠశాలలు ప్రారంభాన్ని పురస్కరించుకుని చిలప్ చేడ్ మండలం విద్యాధికారి పి విట్టల్ మండలంలోని ప్రాథమిక,ఉన్నత పాఠశాలలో, విద్యార్థిని విద్యార్థులకు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఇందులో భాగంగా సోమక్కపేట, ప్రాథమిక,అలాగే ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీ విఠల్ మాట్లాడుతూ అన్ని వసతులు, పేద విద్యార్థిని, విద్యార్థులు అందిపుచ్చుకొని ప్రభుత్వ పాఠశాలలో చేరాలని ఉచిత నిర్బంధ విద్యను అందరూ సద్వినియోగం చేసుకోవాలని మన బడిని మనం బ్రతికించుకోవాలని ప్రవేటుబడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు అందరూ ప్రభుత్వ బడిలోనే చేరాలని చెప్పారు. పాఠశాల ఉపాధ్యాయులు అజయ్ కుమార్, యాదగౌడ్,మోహన్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీను, పండరీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆటపాటల ద్వారా విద్య : సిడిపిఓ

**శివ్వంపేట జూన్ 12 జనంసాక్షి:** అంగన్వాడి కేంద్రంలో పిల్లల్లో సృజనాత్మకను వెలికి తీసి ఆటపాటల ద్వారా విద్య నేర్పించడం జరుగుతు ందని ఐసిడిఎస్ నర్సాపూర్ ప్రాజెక్ట్ సిడి పిఓ హేమా భార్గవి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని దొంతి, దంతాన్ పల్లి, కొంతన్ పల్లి గ్రామాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి బడిబాట కార్య క్రమం నిర్వహించి, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆయా గ్రామాల అంగన్వాడి కేంద్రాల ప్రాంగణాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హేమా భార్గవి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ప్రీస్కూల్ ద్వారా పిల్లలకు ఆటపాటలతో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన చేస్తున్నామన్నారు. పిల్లలల్లో సృజనాత్మకతను వెలికి తీసి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల అభివృద్ధి కృషి చేస్తూ పిల్లలకు ఉచిత పుస్తకాలు, ఆట వస్తువులు, యూనిఫామ్స్ పంపిణీ చేస్తుందని చెప్పారు. పిల్లలు, తల్లులు, గర్భిణీలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు సంతోష, వసుమతి పాల్గొన్నారు.





## ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత

**- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**

**చిన్నశంకరంపేట జూన్ 12(జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. గురువారం చిన్నశంకరంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు దీప్లా రాథోడ్ అధ్యక్షతన విద్యార్థులకు నోట్ బుక్స్, పుస్తకాలు, యూనిఫామ్స్ ఎమ్మెల్యే రోహిత్ రావు విద్యార్థులకు అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏటా ప్రతి విద్యార్థిపై లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేసి యూనిఫార్మ్, ఉపాధ్యాయుల జీతాలు, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ అందిస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రాజ్ రెడ్డి జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రే పోచయ్య, బాలరాజు, వినయ్, రతన్, నవీన్, కిషన్, సునీత, వాణి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆశలు రేకిస్తున్న రుతుపవనాలు

ఆశ్రయించకుండా తక్షణమే రైతు భరోసా అందించాలని రైతాంగం ప్రభుత్వాన్ని కోరుతున్నది. **కౌలు రైతుల కథ కంచికేనా..!**
కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా పథకం అమలు చేయాలంటే అనేక రకాల ఆటంకాలు, ఒడిదుడుకులు తప్పవని అధికారులు అంటున్నారు. ముఖ్యంగా భూమి యజమాని పేరు మీద ఉన్న భూమిని ఇతరులకు కౌలుకు ఇస్తే రైతు భరోసా సొమ్ము ఎవరికిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ప్రకారం రైతు భరోసా కౌలు రైతులకు మాత్రమే ఇస్తే పట్టాదారులు భూముల కౌలును పంచే అవకాశం ఉంది .లేక ఇద్దరికీ ఇవ్వదలిస్తే ప్రభుత్వంపై అధికంగా ఆర్థిక భారం పడుతుందని వ్యవసాయ రంగ నిపుణులు అంటున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు అందజేత



**చిలప్ చేడ్,12జూన్ జనంసాక్షి :** మండలంలోని చిట్కూల్ గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరి పత్రాలను అందజేసిన పంచాయతీ సెక్రెటరీ తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు విట్టల్ రెడ్డి, తార విష్ణువర్ధన్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ సుభాష్ రెడ్డి లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి, తారా విష్ణువర్ధన్ రెడ్డి,గొలుసు గారి భూమయ్య, కిష్టారెడ్డి,ఖలీల్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## సాయినాథులను దర్శించుకున్న భక్తులు

**- అన్నదానం చేసిన కొడకంచి శ్రీనివాస్ గౌడ్ కృష్ణవేణి దంపతులు**

**శివ్వంపేట జూన్ 12 జనంసాక్షి :** గూడూరు గ్రామ శివారులో శ్రీ గురుపీఠంలోని శ్రీ దత్తాత్రేయ మహా స్వామి పంచాయతానం శ్రీ షిరిడి సాయిబాబా దేవతామూర్తుల ప్రతిష్ఠ అద్వితీయంగా జరిగింది. మొదటి గురువారాన్ని పురస్కరించుకొని శ్రీ గురుపీఠంలోని దత్తాత్రేయ మహాస్వామి, సాయినాథులను భక్తులు దర్శించు కొని పూజలు నిర్వహించారు. కొడకంచి శ్రీనివాస్ గౌడ్ కృష్ణా వేణి దంపతులు, కొడకంచి బ్రదర్స్ భక్తులకు అన్నదానం చేశారు. గురుపీఠం చారిబుల్ ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగౌని శ్రీనివాస్ గౌడ్, స్వరాజ్యలక్ష్మి, రాజ్యం భిక్షపతియాదవ్, శ్రీ గురు పీఠం సేవా సభ్యులు, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, బల్కంపేట భాస్కర్, గొల్ల ఆంజనేయులు, శ్రీ కొడకంచి శ్రీనివాస్ గౌడ్ కృష్ణవేణి దంపతులను, కొడకంచి బ్రదర్స్‌ను, సత్కరించి శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ మెమెంటోను అందజేశారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**జోగిపేట, జూన్12 (జనం సాక్షి)**
అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని మాసానిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాణీ అశోక్ అన్నారు. మండల పరిధిలోని మాసానిపల్లి గ్రామంలో గురువారం ఇండ్లు మంజూరైన లబ్ధిదారులతో కలిసి మాజీ సర్పంచ్, అధికారులు ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాణి అశోక్ మాట్లాడుతూ మాసానిపల్లి గ్రామానికి మొదటి విడతగా ప్రభుత్వం 17 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని, ప్రస్తుతం 6 ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేశామన్నారు. మరో రెండు మూడు రోజుల్లో మంజూరైన ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయిస్తామన్నారు. సొంతింటిని నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. తక్కువ ఖర్చులతో ఇంటి నిర్మాణం పూర్తవుతుంది అన్నారు. గ్రామానికి మరిన్ని



ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సౌమ్యనారాయణ, గ్రామ కార్యదర్శి బుచ్చయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు జనార్ధన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్చన, వెంకటలక్ష్మి, దశరథ్, నాగేష్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో గోల్‌మాల్ : బిఆర్ఎస్

**బెజ్జంకి, జూన్ 12 (జనంసాక్షి):**
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో గోల్‌మాల్ జరిగిందని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు. మం డల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా మహిపాల్ రెడ్డి మాట్లడుతూ ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులను ఎంపికలో అవకతవకలు జరిగాయని, ఇందిరమ్మ కమిటీ పేరట అనర్హులకు కేటాయించారని, డబ్బులు తీసుకొని ఇళ్లను కేటాయించారనే అపవాదు ఉందని,భూములు, జాగాలు,వ్యాపారాలు ఉండి,స్థానికంగా లేకున్న ఇళ్లను కేటాయించారని,అర్హులను విస్మరించి అనర్హులకు ఇళ్లను కట్టబెట్టారన్నారు. అన్ని గ్రామాల్లో అర్హులై ఇళ్లు రాని లబ్ధిదారులతో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నాకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని అన్నారు. పొద్దు తిరుగుడు విత్తనాలు అమ్మి 3 నెలలు కావస్తున్న ఇంకా రైతుల ఖాతాల్లో జమ చేయలేదని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయలని తెలిపారు. రైతులు దుక్కిదున్ని విత్తనాలు పెడుతున్నారని,అయిన ఇప్పటికీ రైతు భరోసా కి దిక్కు లేదని,రైతు భరోసా 3 మార్లు ఈ ప్రభుత్వం రైతులకు బాకీ పడి ఉందని,రైతు వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్,కనగండ్ల తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చు రాజయ్య,సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు చింతల పల్లి సంజీవ రెడ్డి,ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు దుంబాల రాజా మహేంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జెల్ల అయిలయ్య యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హన్మండ్ల లక్ష్మారెడ్డి,ముక్కిస రాజిరెడ్డి,గుబిరే మల్లేశం,పట్టణ అధ్యక్షులు వంగల నరేష్,సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు,యువజన విభాగం మండల అధ్యక్షులు బిగుళ్ళ మోహన్, మామిండ్ల తిరుపతి,గుగ్గిళ్ళ శంకర్ బాబు,గుగ్గిళ్ళ రాజేష్,బెజ్జంకి పోచయ్య పాల్గొన్నారు.

## నిరుపేదలకు నీడ కల్పించే గొప్ప పథకం

**- ఇందిరమ్మ ఇండ్ల పథకం**

**- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



**మెదక్ జిల్లా బ్యూరో, జూన్ 12 (జనం సాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కు నీడ కల్పించాలని గొప్ప ఉద్దేశంతో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల్లో సంతోషం వ్యక్తం అవుతుందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. మెదక్ జిల్లా కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు 311 మంజూరి పత్రాలను హౌసింగ్ పీడీ మాణిక్యం, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత పాలకులు 10 ఏళ్ల కాలంలో కొంటి సాకుల తో కాలం ఎల్ల తీశారే తప్ప మెదక్ నియోజకవర్గం అభి వృద్ధి ఏమాత్రం నోచుకోలేదని చెప్పారు. మెదక్ నియోజక వర్గం సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు పోతుందని తెలిపారు. రామాయంపేటలో 200 కోట్ల రూపాయలు వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలపై ఉన్నత విద్యా మండలి చైర్మన్ సమీక్ష



**నాగర్ కర్నూల్ ఆర్సీ, జూన్ 12(జనంసాక్షి):**
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావే శానికి ముఖ్య అతిథిగా ఉన్నత విద్యా మం డలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి. బాలకిష్టారెడ్డి హాజరయ్యారు. కళాశాలకు వచ్చిన అతిథిని ప్రిన్సిపాల్ మదన్ మోహన్ పూలబొకేతో స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో విద్యార్థుల అడ్మిషన్ల పరిస్థితి, మౌలిక వసతుల కొరత, బోధనా సౌకర్యాలు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఎదురవు తున్న సమస్యలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. చైర్మన్ డాక్టర్ బాలకిష్టారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లతో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం లో తొలి సారిగా నాగర్‌కర్నూల్ జిల్లాలో ఈ తరహా సమీక్ష నిర్వహించడం జరిగిందని. విద్యార్థు లకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో వివరించిన ప్రతి సమస్యను సంబంధిత యూనివర్సిటీల పరిధిలో లేదా అవసరమైతే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన అధ్యాపకులతో ప్రత్యేకంగా సమావేశమై తరచూ ఎదురయ్యే బోధనా సంబంధిత సవాళ్లను, విద్యార్థుల సమస్యలను, కళాశాలలలో టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందికి ఎదురయ్యే పరిపాలన సమస్యలను స్వయంగా తెలుసుకు న్నారు. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని చైర్మన్ స్పష్టం చేశారు. కార్యక్రమ ంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం

– గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య



**రాయికోడు,జూన్ 12,(జనం సాక్షి)**
భూ సమస్యలన్నీ పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని రాయిపల్లి కర్చల్ గ్రామాలలో నిర్వహించిన భూభారతి గ్రామ సభలో తాసిల్దార్ ఆశాజ్యోతి,డిప్యూటీ తాసిల్దార్ విజయకుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నరసింహులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్,వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణిని రద్దుచేసి భూభారతి చట్టాన్ని తీసుకొస్తామని ఎన్నికలలో మాట ఇచ్చి ఇప్పుడు మాట నిలుపుకున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని తెలిపారు. రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రైకోడ్ మండల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని గుర్తు చేశారు.అనంతరం పలువురి నుండి భూ సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. హస్నాబాద్ గ్రామానికి చెందిన లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తోపాటు కాంగ్రెస్ నాయకులు ఎం శివకుమార్, జి విటల్ భీమన్న శ్రీనివాస్ రవి పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరి గృహ ప్రవేశంలో మాగనూర్ నాయకులు



**మాగనూర్(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కి హైదరాబాదులోని మినిస్టర్ క్వాటర్స్ లో తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన గృహప్రవేశానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ సీనియర్ నాయకులు శివరాంరెడ్డి తదితర నాయకులు హాజరయారు.ఈ సందర్భంగా మంత్రికి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి బిజెపి నిరాహార దీక్షను విజయవంతం చేయండి

- దీక్ష స్థలాన్ని పరిశీలించిన నాయకులు



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి) :**
నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రజా వైద్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13న నిర్వహించే బిజెపి నేతల 24 గంటల నిరాహార దీక్ష ను విజయవంతం చేయాలని జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ కోరారు. నిరాహార దీక్ష స్థలాన్ని గురువారం బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ,కే. రతంగ్ పాండు రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ పరిశీలించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న ఆసుపత్రిని పట్టణానికి 12కిలోమీటర్ల దూరంలో ఉన్న అప్పక్ పల్లికి తరలించడాన్ని నిరసిస్తూ తలపెట్టిన ఆసుపత్రి కోసం బీజేపీ పోరాటంబి24 గంటల దీక్ష చేపట్టే దీక్షకు మద్దతు తెలపాలని కోరారు. ఈ నిరాహార దీక్ష సత్యనారాయణ స్వామి చౌరస్తాలో ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని దీక్షలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేతలు నాగు రావు నామాజీ,కే. రతంగ్ పాండురెడ్డి,జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ పాల్గొంటారు.ఈ దీక్షకు పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రాచూర్ తండాలో రేషన్ షాప్ ఏర్పాటు

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**వెల్దండ జూన్ 12 (జనంసాక్షి) :**
వెల్దండ మండల పరిధిలోని రాచూర్ తండాలో గురువారం ఎమ్మెల్యే ఆదే శాలతో కాంగ్రెస్ నాయకులు హరికిషన్ నాయక్ రేషన్ షాపును ప్రారంభించారు.రాచూర్ తండాకు సంబంధించిన రేషన్ షాపు బియ్యం తిమ్మినోనీ పల్లి గ్రామంలో ఉండటంతో తండావాసులు 2 కిలోమీటర్ల దూరం నడిచి రేషన్ బియ్యం తీసుకునేవారు. దీంతో మహిళలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధికా రులను రాచూర్ తండాలో రేషన్ బియ్యం అందజేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో రాచూర్ తండా లో రేషన్ బియ్యం పంపిణీ చేసే షాపును ప్రారంభించారు. తండాలో రేషన్ బియ్యం అందజేసే షాపును ప్రారంభించినందుకు ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు గోపాల్, నరేష్, శ్రీనివాస్, గోపాల్, కిషన్ నాయక్, కృష్ణానాయక్ రెడ్యానాయక్, రత్నమ్మ, సాలి, చక్రి ,సీతమ్మ పాల్గొన్నారు.

# మహిళలకు, విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండ



**మక్తల్, జూన్ 12 (జనంసాక్షి)**
ఉట్కూరు మండలం పులిమామిడి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, బ్లాక్మెయిలింగ్, సైబర్ నేరాలు తదితర విషయాల పై విద్యార్థులకు, తల్లిదండ్రులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ మహిళలకు, విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చునని తెలిపారు. వెట్టిచాకిరీ చేపించడం, వ్యభిచారం, బాల్య వివాహాలు చేపించడం జరుగుతుందన్నారు. ఇలాంటివి జరగకుండా ఏహెచ్ టియు పనిచేస్తుంది అని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఒంటరి మహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సంబంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుం దని బాధిత మహిళలు భరోసా సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అమ్మాయిలకి, ఆడవారికి ఏ ఇబ్బంది ఎదురైనా నిర్భయంగా షీ టీమ్‌ని సంప్రదించవచ్చు అని షీ టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు జ్యోతి, కవిత, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ గురై యువకుడు మృతి

**మల్దకల్ జూన్ 12(జనంసాక్షి) :** మండల పరిధిలోని పావనంపల్లి గ్రామంలో గురువారము ఉదయం11 గంటల సమయంలో తెలుగు పరుషరాముడు(45)తన ఇంటి ముందర ఉన్న కరెంటు స్తంభం నుంచి తన ఇంట్లోకి తీసుకున్న కరెంటు వైర్ క్రిందకి జారి ఉండగా అట్టి కరెంటు వైరును చెట్టు పైకి కడదామని వెళ్లి అందులో కరెంటు ఉన్నది గమనించకుండా కరెంటు వైర్ ను పట్టుకొనగా మృతుడి కుడి చెయ్యి అరచేతి పైన తగిలి మృతి చెందినట్లు మృతుని భార్య తెలుగు శారదమ్మ పోలీసులకు దరఖాస్తు ఇవ్వగా దర్యాప్తు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై నందీకర్ తెలిపారు.

# తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ఉర్కొండ, జూన్ 12, (జనం సాక్షి)**
మండలపరిధిలోని జాకినాల పల్లి గ్రామానికి చెందిన బోయ జంగయ్య వారం రోజుల క్రితం కరెంట్ షాక్ తో మృతి చెందడం జరిగింది. బోయ జంగయ్య తో కలసి చదువుకున్న 2006-2007 బ్యాచ్ తోటి మిత్రులు ఉపాధ్యాయులు అందరు కలిసి దశదిన కర్మ సందర్భంగా కుటుంబాన్ని పరమర్శించి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, నరేష్, సిద్దు, ప్రశాంత్, ఇబ్రహీం, ఆంజనేయులు, యాదగిరి, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.



# కిసాన్ క్రెడిట్ కార్డు అవగాహన సదస్సు



**మాగనూర్, జూన్ 12 (జనం సాక్షి)**
మండల కేంద్రంలోనీ శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవాలయం దగ్గర గురువారం నాడు ప్రధానమంత్రి మత్స్య సంపద సంధి యోజన కిసాన్ క్రెడిట్ కార్డు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఏ.కాంత కుమార్ ముదిరాజ్, జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్, ఎల్‌డి ఎమ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ వివిధ రకాల లోన్ల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు మత్స్య కారులు అప్లై చేసుకుని లబ్ధి పొందవలసిందిగా కోరారు. మాగనూర్ గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ మహిళా మత్స్య సహకార సంఘలా ఏర్పాటు విషయంలో, కొత్త సభ్యత్వాలు చేర్చు కోవడంపై జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్‌ను అడగడం జరిగిందని దానికి ఆయన సానుకూలంగా స్పందించారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ గేట్ హనుమంతు ఎప్ ఒ శ్రీ వర్ధన్, అనిల్ కుమార్ మాగనూరు, కృష్ణ, మండలాల గ్రామాల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సెక్రటరీలు గడ్డం నరేష్, దండు ఆనంద్, దండు బసవరాజ్, వర్కుర్ ఆంజనేయులు, వర్కూర్ నరేష్, మాజీ అధ్యక్షులు కే కృష్ణయ్య, ఖాన్ దొడ్డి గ్రామ అధ్యక్షులు తిప్పన, ముడుమాల్ గ్రామ అధ్యక్షులు రంగప్ప, వర్కుర్ గ్రామ అధ్యక్షులు వెంకటప్ప, వడ్వాట్ గ్రామ అధ్యక్షులు నర్సింలు, గురవులింగంపల్లి అధ్యక్షులు నర్సింలు, పర్మందొడ్డి అధ్యక్షులు భీమేష్ వివిధ గ్రామాల సొసైటీ డైరెక్టర్లు దుకాణం ఆనంద్, శ్రీనివాసులు సభ్యులు పుంజనూర్ బాలు, వర్కూర్ రాజు,బులిమిని ఆంజనేయులు, వంశి ,పవన్, నర్సింలు పుంజనూర్ మహాదేవ్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీని కలిసిన జిల్లా ఆర్టిఏ మెంబర్ పోషల్ రాజేష్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం ఎస్పీ యోగేష్ గౌతమ్ ని ఆర్టిఏ మెంబర్ పోషల్ రాజేష్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం ఆర్టిఏ మెంబర్ రాజేష్ ను జిల్లా ఎస్పీ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు రవాణా భద్రత కార్యక్రమంలో పాల్గొంటూ ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీ పై కూడా ఉన్నదని సూచనలు ఇచ్చారు. సంబంధిత అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి నెల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే రోడ్ సేఫ్టీ మీటింగ్‌కు రావాలని సూచించారు. ముఖ్యంగా జాతీయ రహదారి 167 రాయచూరు రోడ్డులో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతూ ఉంటాయి వాటి నివారణకు సంబంధిత అధికారులు నిర్వహించే రోడ్డు భద్రత మహోత్సవాలకు ఇకనుండి మీరు కూడా ఇందులో భాగం కావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయి కాబట్టి స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన సదస్సు గత సంవత్సరం నిర్వహించారు. ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఇకముందు జరిగే రోడ్డు భద్రత కు సంబంధించిన అన్ని కార్యక్రమలలో పోలీసు శాఖ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇవ్వడం జరిగింది. కాసేపు జిల్లా గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కురువ మనోజ్, సిద్దన్ లక్ష్మణ్, జరంగ్ రాము, గోల్లలక్ష్మన్అవుటి, వీరేష్ కుమార్ ,మాజీ కౌన్సిలర్ కార్తీక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అసనుద్దీన్, పాల్గొన్నారు.

## చెన్నూరులో వికసిత్ కృషి సంకల్ప అభియాన్

**రేవల్లి, జూన్ 12 (జనంసాక్షి)**
గోపాల్‌పేట మండలం చెన్నూర్ గ్రామ పంచాయతీ నందు, గోపాల్‌పేట రైతు వేదిక నందు వికసిత కృషి సంకల్ప అభియాన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. జీవన ఎరువులు గురంచి రైతులకు అవగాహన కల్పించారు. కె వి కె మదనపురం సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి శ్రీ రాజేంద్ర కుమార్ పచ్చి రొట్ట పంటలైన జీలుగ, జనుము వాడకాన్ని, వరి, వేరుశన, మినుముల పంటలలో యాజమాన్య పద్ధతులు, చిరు ధాన్యాలు వేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ భవానీ, కె వి కె మదనపురం విస్తారణ నిపుణురాలు మాట్లాడుతూ రైతులకు ప్రధాన పంటలైన వరి రకాలు, విత్తడానికి సరైన సమయం, అందుబాటులో ఉన్న పథకాల గురించి మాట్లాడారు. అదే సమయంలో వ్యవసాయ అధికారి కరుణశ్రీ ప్రకృతి వ్యవసాయ పథకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. చెన్నూర్‌లో ఈ పథకం కింద ఉంది కాబట్టి రాబోయే ప్రయోజనాల కోసం పథకాలలో నమోదు చేసుకోవాలని రైతులను కోరారు. పశువైద్యుడు వైద్యుడు శ్రీ ఆంజనేయులు టీకాలు, పశువైద్య పథకాలు గురించి తెలియజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న వరు కె వి కె మదనపురం సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి రాజేంద్ర కుమార్, డాక్టర్ భవానీ, విస్తారణ నిపుణురాలు, జాతియ నునే గింజల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ. మంజునాథ్, వ్యవసాయ అధికారి కరుణ, పశువైద్యుడు శ్రీ ఆంజనేయులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారి నాగరాజు, జయప్రకాష్, రైతులు తమ సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకున్నారు.



# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో తల్లిదండ్రులదే కీలక పాత్ర

### సీనియర్ సివిల్ జడ్జి వింద్యానాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో, జూన్ 12 (జనం సాక్షి):**
బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో తల్లిదండ్రులే కీలక పాత్ర పోషించాలని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింద్యా నాయక్ అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ, లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో గురువరం నారాయణ పేటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ వింధ్య నాయక్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించేందుకు తల్లితండ్రుల భాధ్యత ఎంతో ఉందని తెలిపారు. తమ పిల్లలను పనికి పంపించి వారి భవిషతును నాశనం చేయొద్దు అన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలు ఉన్నాయని బాల కార్మికులను పనిలో పెట్టుకోరాదని తెలిపారు. ఇళ్ల నుంచి పారిపోయిన పిల్లలను బాల కార్మికులుగా తాయారు కావడానికి గల కారణాలు బానిసలుగా మారడం, బాలల హక్కుల దుర్వినియోగం బాలల అక్రమ రవాణా, విద్యకు సంబంధిచిన విషయాలు, చట్టాల గురించి వివరించారు. బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామజిక రక్షణ వ్యవస్థలు, పథకాల గురించి వివరించారు. న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యను చెప్తే పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ లక్ష్మిపతి గౌడ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ నాగేశ్వరి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబెర్, రాధా,కార్మిక శాఖ అధికారి మహేష్ ఏ ఎస్సై ఆంజనేయులు ప్రిన్సిపాల్ శ్వేతజా పీల్వ్ రూపిక, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడే గద్వాల జిల్లాలో రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి పర్యటన

### - జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, జూన్ 12 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లాలో శుక్రవారం 13న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం 9:30 గంటలకు పుటన్ పల్లి గ్రామంలో సాగు పత్తి విత్తనాల పంటలపై ఉత్పత్తి సంబంధిత క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించి,రైతుల నుంచి వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి చైర్మన్ గ్రామాన్ని సందర్శించి,రైతులతో ముఖాముఖి చర్చించనున్నారు. తదనంతరం ఉదయం 11:30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విత్తన పత్తి పంటకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి,వాటికి పరిష్కారానికి సమా వేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని రైతులు,విత్తన సంస్థల ప్రతినిధులు, విత్తన ఆర్గనైజర్లు తప్పనిసరిగా హాజరై తమ సమస్యల పట్ల కమిషన్‌కు వినతి పత్రాలను సమర్పించుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ

**రేవల్లి, జూన్ 12 (జనంసాక్షి)**
జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల గోపాల్ పేట్‌లో ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్, యూనిఫామ్స్‌ను మండల విద్యాధికారి ప్రభాకర్ విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు విజయ ఉపాధ్యాయినీ బృందం చెన్న పద్మ, రమాదేవి, వీరమణి, సునీత, షబానా, ప్రవీణ, మహేశ్వరి, లక్ష్మి, మండల విద్యాధికారి ప్రభాకర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వము పంపిణీ చేసిన ఉచిత సరఫరా పథకాలన్నీ కూడా విద్యార్థులు సద్వినియోగం



చేసుకొని మంచిగా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి, మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## ఎద్దులగూడెం, ఉలిగేపల్లి గ్రామాలలో భూభారతి సదస్సులు



**మల్దకల్, జూన్ 12 (జనంసాక్షి)**
మండలంలోని ఎద్దులగూడెం,ఉలిగేపల్లి గ్రామాలలో గురువారం భూభారతి సదస్సులు నిర్వహించారు. ప్రతి ఒక్కరు గ్రామాలలో రైతులు భూభారతి సదస్సు లను సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జి తాసిల్దార్ ఝాన్సీ రాణి అన్నారు. అదేవిధంగా సీనియర్ అసిస్టెంట్ కరీం,డిప్యూటీ తాసిల్దార్ విమోచన కలిసి రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఎమ్మార్ఐ మధు,ఏఆర్ఐ మహేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ఎమ్మెల్యేకు వినతి

**జడ్చర్ల, జూన్ 12 (జనం సాక్షి):**
మండల పరిధిలోని కొత్త తండా గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కొత్త తండా గ్రామ నాయకులు తదితరులు గురువారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో మల్లె బోయిన్ పల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ లు 135/2, 135/3 లలో అప్పటి పట్టాదారుల నుంచి రూ. 500 చెల్లించి 6 ఎకరాల భూమిని సేకరించి నిరుపేద గిరిజనులకు ఇండ్ల స్థలాలుగా కేటాయించి కొత్తతాండాను ఏర్పాటు చేశారని, అప్పుడు మిగిలిన 20 గుంటల భూమిని తాండ అభివృద్ధి కొరకు గ్రామపంచాయతీకి కేటాయించారని, ఇప్పుడు ఆ భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకుని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, అందుకు తగు చర్యలు తీసుకొని అన్యాక్రాంతం అవుతున్న భూమిని కాపాడాలని కోరారు. అలాగే బాదేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమానికి హాజరైన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యకు కొత్త తండా గ్రామ పంచాయతీ భూమిని కాపాడాలని వినతి పత్రం అందజేశారు. వినతి పత్రాన్ని సమర్పించిన వారిలో కొత్త తండా గ్రామా ప్రజలు వడత్యవత్ రమేష్ నాయక్, నేనవత్ శంకర్ నాయక్, భద్రు నాయక్, చందర్



నాయక్, ఆనంద్ నాయక్, ధనుంజయ నాయక్, లక్ష్మణ్ నాయక్, రఘు నాయక్, మంజునాథ్, రమేష్ నాయక్, రాజేష్ నాయక్, రాజు నాయక్, అనిల్ నాయక్, గోపాల్ నాయక్, సుధాకర్, ఉమ్ల నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతితో భూ సమస్యల పరిష్కారం






**- జిల్లా అదునపు కలెక్టర్ లక్ష్మి నారాయణ**

**గద్వాల నడిగడ్డ, జూన్ 12 (జనం సాక్షి)**

ధరూర్ మండలంలోని చింతరేవుల గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో సూర్య రిపోర్టర్ జి. వెంకటేశ్వర్లు పారుచర్ల గ్రామం కూతురు స్వప్న పేరుతో చింతరేవుల శివారులో సర్వే నెంబర్ 587 ఒక ఎకరా 32 గుంటలు భూమిని కొనుగోలు చేసి జి స్వప్న పేరిట రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్ 760 ఆఫ్2021 రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ వ్యవసాయ భూమిలో పక్కనే ఉన్న సర్వేనెంబర్ 588 లో సాగు చేస్తున్న రైతు అక్రమంగా తన పొలంలో గుడిసె గడ్డివాములు వేసుకొని పశువులను కట్టివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, ఎన్నిసార్లు ఖాళీ చేయమని చెప్పినా ఖాళీ చేయట్లేదు అని భూ భారతి రెవెన్యూ సదస్సు చింతరేవులలో సూర్య రిపోర్టర్ జి వెంకటేశ్వర్లు జిల్లా అదునపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో వివరించాడు. జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ స్పందించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పట్టాదారు పాసుబుక్ పరిశీలించి సర్వే రిపోర్ట్ ఆధారంగా పోలీస్ కంప్లైంట్ ఇవ్వమని సూచించాడు. భూములపై రైతులకు పూర్తి హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. అన్ని రకాల భూ సమస్యలకు భూ భారతి చట్టం పరిష్కారం చూపుతుందన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని,భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

### భూ భారతి రెవెన్యూ సదస్సులకు స్పందన

**- తహసీల్దార్ కార్తీక్ కుమార్**

**వెల్దండ జూన్ 12 (జనంసాక్షి) :**

సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి రెవెన్యూ సదస్సులకు ప్రజల నుండి సానుకూల స్పందన వస్తుందని తహసిల్దార్ కార్తీక్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని రైతు వేదిక లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వివిధ రకాల సమస్యలపై 2 దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి 2025 చట్టం అమలు పట్ల రైతులు చూపిస్తున్న ఆదరణపై వారు మాట్లాడుతూ ఎన్నో రోజుల నుంచి రైతులు ఇబ్బందులు ఎదురుకొంటున్నారని భావించి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వారు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ శాఖలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకుంటున్నారని మండల రెవెన్యూ ఉప తహసీల్దార్ కిరణ్ కుమార్ అన్నారు. మండలంలో జరిగే భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. రైతుల నుంచి వచ్చిన 65 పిర్యాదులు వచ్చాయని వచ్చిన అన్నింటిని స్వీకరించి పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ కిరణ్ కుమార్, ఆర్ ఐ శంకర్, రికార్డ్ అసిస్టెంట్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికుల వయస్సును 16 సంవత్సరాలకు పెంచాలి

**బీసీ జాగృతి సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ కుమార్**



**జడ్చర్ల, జూన్ 12 (జనం సాక్షి):**

బాల కార్మికుల వయసుని 14 నుండి 16 సంవత్సరాలుగా పెంచాలని బీసీ జాగృతి సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ కుమార్, మండల అధ్యక్షులు గౌడుగు నరసింహులు అన్నారు. గురువారం మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో బీసీ జాగృతి సేన నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను రూపు మాపడానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా సినిమా, టెలివిజన్, సోషల్ మీడియాలలోని కొన్ని దృశ్యాల వల్ల బాల బాలికల జీవితాలపై పెను ప్రభావం పడి, దురాలవాట్లకు దగ్గరై, విద్యకు దూరమవుతూ, పసిప్రాయంలోనే, కొందరు బాల బాలికలు, మత్తు పదార్థాలు, మద్యం సేవిస్తూ నేరాల వైపు తమ దృష్టిని మళ్లిస్తూ తమ జీవితాలను ఆగం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాల బాలికల మనసులను ప్రభావితం చేసే చట్ట వ్యతిరేక దృశ్యాలు, ఇంటర్నెట్, టెలివిజన్, సినిమా, సోషల్ మీడియాలలో, ప్రసారం కాకుండా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలని, 5 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల వయసు గల బాల బాలికల ందరికి ఉచిత నిర్బంధ విద్యను అందించాలని, అప్పుడే సృజనాత్మకత పెరిగి, శాంతియుత భావి భారత నిర్మాతలు అవుతారని అన్నారు. కార్యక్రమంలో బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గౌడుగు నర్సిములు, గోపాల్, లింగం పేట్ శేఖర్, రామస్వామి, శివ శంకర్, రాము, సురభి రఘు, గోపాల్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టాలి : సిపిఎం

**సంగారెడ్డి టౌన్ జూన్ 12 (జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నకిలీ పత్తి విత్తనాలు, పురుగు మందులు అమ్ముతున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు పురుగుమందులను ప్రభుత్వం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వానాకాలం సీజన్ ప్రారంభం అయిన విత్తనాలు,ఎరువులు దొరకగా రైతులు ప్రైవేటు డీలర్లను ఆశ్రయిస్తున్నారని అన్నారు. నకిలీ విత్తనాలతోటి సదాశివపేట, జహీరాబాద్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున రైతులు నష్టపోతున్నారు. సదాశివపేట,జహీరాబాద్, జరాసంగం, రాయికోడు, అందోల్‌లలో అధిక ధరలకు పత్తి విత్తనాలను విక్రయిస్తున్న అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. తక్షణమే అధిక ధరలకు పత్తి విత్తనాలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం ఉన్న వ్యవసాయం అధికారుల పైన కూడ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మాణిక్యం,జిల్లా నాయకులు కే. రాజయ్య,రవి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణీ

**ఉర్కొండ, జూన్ 12 (జనం సాక్షి)**

మండలంలోని గ్రామాలలో గురువారం రోజు 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం అయింది. బడి గంట మోగడంతో విద్యార్థులతో ఆయా పాఠశాలలో సందడి నెలకొంది.పాఠశాలలు ప్రారంభం రోజే విద్యార్థినీ, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేశారు. జెడ్పిపిహెచ్ఎస్ ఊరుకొండ పేట , యం.పి.హెచ్.ఎస్. ఊర్కొండ, జడ్.పి.హెచ్.ఎస్. మాధారం, యు.పి.ఎస్. గుడిగానిపల్లి పాఠశాలలో ఎంపీడీవో కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కావాలంటే మంచి నాణ్యమైన విద్య, నాణ్యమైన ఆహారం అందిస్తూ శారీరక దృఢత్వం, మానసికోల్లాసం కొరకు ఆటల పోటీలు నిర్వహిస్తూ విద్యార్థులను అన్ని రకాలుగా మంచి మార్గంలో నడుచుకొను నట్లు ఉపాధ్యాయులు కృషి చేయుటకు, ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు ఉన్నతంగా పనిచేస్తున్నాయనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్(ఎంపీఓ), సంతోష్( ఏపీయం), ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ, నర్సింహా, (ఏపిఓ), ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# అందుబాటులో లేని రేషన్ షాపులు

**- అవస్థలు పడుతున్న ప్రజలు - బిఆర్ఎస్ జిల్లా షేక్ జహంగీర్ నేత**



**వనపర్తి,జూన్12(జనంసాక్షి):**

వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 31 వార్డులో ప్రజలకు అందుబాటులో రేషన్ షాపులు లేకపో వడం మూలంగా ప్రతినెల రేషన్ సరుకులు తీసుకో వడానికి వెళ్ళిన వృద్ధులు ప్రమాదవశాత్తు కింద పడిపోతున్నారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు షేక్ జహంగీర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలం నుంచి మున్సిపాలిటీలోని 31వ వార్డులో ఉండవలసిన 15, 16 నెంబర్ గల రేషన్ షాపులు నివాస ప్రాంతాలకు దూరంగా ఉన్నాయని ఆయన అన్నారు. 31వ వార్డుకు చెందిన 15వ, 16వ రేషన్ షాపులు కేటీఆర్ నగర్‌లోని పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలో ఉన్నాయని, అక్కడ 31వ వార్డు ప్రజలు తక్కువ ఉన్నారని, అత్యధిక ప్రజలు ప్రాంతంలో బసవన్న గడ్డ ప్రాంతంలో నివసిస్తు న్నారని పేర్కొన్నారు.అందులో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అధికంగా ఉన్నారని, ఈ విషయం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి దృష్టికి ఎన్నోసార్లు విన్నవించినా కూడా ఫలితం దక్కలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 31 వ వార్డు ఏరియా లో ఉండవలసిన రేషన్ షాపులు పక్కనే ఉన్న మరొక మున్సిపల్ వార్డుకు సమీపంలో ఉన్నా యని, దానివల్ల 31 వార్డు ప్రజలు అనేక ఇక్కట్లకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి 31 వ వార్డు ప్రజల సౌకర్యార్థం రేషన్ షాపులను బసవన్నగడ్డ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని షేక్ జహంగీర్ విజ్ఞప్తి చేశారు.



# మినీ గురుకులంలో గిరిజన బాలికలకు అవకాశం

**కౌడిపల్లి, జూన్ 12 (జనంసాక్షి)**

మండల కేంద్రమైన కౌడిపల్లి మినీ గురుకులంలో బ్యాక్లాగ్ ఖాళీల భర్తీ కోసం ఈ నెల 16 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గురుకులం ప్రిన్సిపల్ శ్రీ ప్రియ తెలిపారు. గురుకులం ఒకటవ, రెండవ, మూడవ, ఐదవ తరగతుల్లో ఖాళీలు ఉన్నాయని ప్రవేశాల కోసం స్థానిక గురుకులాన్ని సంప్రదించాలని సూచించారు. గిరిజన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ శ్రీప్రియ అన్నారు. వివరాల కోసం 9441060269 గల నంబర్ ని సంప్రదించాల్సిందిగా కోరారు.

# ఫిట్‌నెస్ లేని బస్సులు రోడ్డెక్కితే సీజ్ చేస్తాం

**- పరిమితికి మించి విద్యార్థులను తరలించకూడదు**

**- మోటారు వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ శంకర్ నారాయణ**

**సిద్దిపేట బ్యూరో, జూన్ 12 (జనంసాక్షి)**

పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్నామని మోటారు వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ నారాయణ తెలిపారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో స్కూల్స్ బస్సులను తనిఖీ చేసి వాహనాల పూర్తి డాక్యుమెంట్లను పరిశీలించడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బస్సులను నడిపితే శాఖ పరంగా చర్యలు తప్పవన్నారు. పరిమితికి మించి వాహనాల్లో విద్యార్థులను తరలించకూడదన్నారు. నిరంతరం స్కూల్ బస్సుల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బస్సుల కండీషన్, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేస్తామన్నారు. పాఠశాలల యాజమాన్యాలు సైతం రోడ్డు నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను అరికట్ట వచ్చాన్నారు. ఒక్క రోజుతోనే కాకుండా నిరంతరం వాహనాల తనిఖీలు కొనసాగుతాయన్నారు.

# తూప్రాన్ మండలం బిజెపి కమిటీ ఎంపిక

**తూప్రాన్ జూన్ 12( జనం సాక్షి):**

తూప్రాన్ మండల బిజెపి కమిటీని ప్రకటించినట్లు మండల బిజెపి అధ్యక్షులు పిట్ల పోచయ్య తెలిపారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ తూప్రాన్ మండల కమిటీని ప్రకటించినట్లు చెప్పారు బిజెపి, మండల ఉపాధ్యక్షులుగా సీత నరేష్ యాదవ్, శేఖర్ నాయక్,ఉప్పరి నర్సింలు, దాచారం నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శిగా పిట్ల చంద్రశేఖర్ ముదిరాజ్, అంబటి మహేష్, కార్యదర్శులుగా తలారి నాగరాణి, తొంట సతీష్, రాందాస్, చుక్క రాము, పొగాకు శేఖర్ తో పాటు 34 మంది కార్యవర్గ సభ్యులను ప్రకటించినట్లు చెప్పారు.



# ప్రణాళిక బద్ధంగా తరగతుల నిర్వహణ జరగాలి

**- కళాశాల, ఉన్నత పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్**



**శివ్వంపేట జూన్ 12 జనంసాక్షి:**

మండల కేంద్రమైన శివంపేటలో గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, అదేవిధంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి, మండల విద్యాశాఖ అధికారి బుచ్చా నాయక్, కళాశాల ప్రిన్సిపల్ శైలజలతో మాట్లాడి పాఠశాల, కళాశాల తరగతుల నిర్వహణపై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో మొత్తం 17 క్లాస్ రూమ్స్ ఉన్నాయని , హై స్కూల్ పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంఈఓ కోరారు. అదేవిధంగా జూనియర్ కాలేజ్ నిర్వహణకు రెండు గదులు అవసరం ఉన్నాయని కళాశాల ప్రిన్సిపల్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన స్పందించి, ఉన్నత పాఠశాలలో తర్వాత గదులను పరిశీలించి, అక్కడి నుంచి మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ లో ఉన్న తరగతి గదులను పరిశీలిస్తూ, ఇక్కడ మౌలిక సదుపాయాలు ఉన్నాయని ఎంఈఓ ను అడిగి తెలుసుకున్నారు. ఉన్నాయని ఎంఈఓ ఎంఈఓ బదులు ఇవ్వడంతో, అక్కడి నుంచి కలెక్టర్ నడుచుకుంటూ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గేటు వద్దకు వచ్చారు. ఆ తర్వాత కలెక్టర్ స్పందిస్తూ, ప్రణాళిక బద్ధంగా తదుపరి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, మండల విద్యాశాఖ అధికారి బుచ్చనాయక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, ఉపాధ్యాయులు శ్రీనివాస్, చంద్రమోహన్, ఈశ్వర్, హేమ, సమత, రాధ, సలామీ, మానస, మాధవి విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లోనూ గ్రాండ్ విటారా వాహనాలకు ప్రాధాన్యత



**- తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి**

**తూప్రాన్ జూన్ 12 (ప్రజా మలుపు):**

నెక్సా సంస్థ ఆధునిక సాంకేతికతతో రూపొందించిన గ్రాండ్ విటారా వాహనం అని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. గురువారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గ్రాండ్ విటారాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ గణేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనూ నెక్సా గ్రాండ్ విటారా వాహనాలకు మంచి ఆదరణ ఉందని ప్రజలకు అందుబాటు ధరలో నాణ్యమైన వాహనాలను అందించడం కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు భూమన్నగారి జనకిరాం గౌడ్ మాట్లాడారు. షోరూం మేనేజర్ జీకే రోశయ్య, రిలేషన్షిప్ మేనేజర్ రాముని గారి తరుణ్ గౌడ్, బీజేపీ సీనియర్ నేత తాటి విఠల్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేనుగోపాల్ బీజేపీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ మధుసూదన్, సంతోష్ కుమార్, భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి




**- ఎంఈఓ కార్యాలయం ముందు డివైఎఫ్ఐ ధర్నా**

**సదాశివపేట జూన్ 12(జనం సాక్షి)**

ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న మాస్టర్ మైండ్,ఈ టెక్నో స్కూల్ ల గుర్తింపు రద్దు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ అన్నారు.గురువారం సదాశివపేట పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం ముందు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

అనంతరం టివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనకు విరుద్ధంగా సదాశివపేట పట్టణంలో మాస్టర్ మైండ్,ఈ టెక్నో స్కూల్ యజమాన్యం వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వ స్కూల్ అమీబాల్లో ప్రైవేటు విద్యాసంస్థలకు ఎట్లా అనుమతులు ఇస్తారని విద్యాశాఖ అధికారులను ప్రశ్నించారు. విద్యా హక్కు చట్ట ప్రకారం ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్స్ అయినాకనే ప్రైవేటు స్కూళ్లలో అడ్మిషన్ కొనసాగించాలని నిబంధన ఉన్న ప్రవేట్ యాజమాన్యాలు నిబంధనాలను పాటించకుండా 150 అడ్మిషన్స్ అయినవని చెప్పి సెలబ్రేషన్ చేస్తూ తల్లిదండ్రులను, విద్యార్థులను ,ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారన్నారు. ఉన్నది లేనట్టుగా చూపిస్తూ విద్యార్థులను దోచుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. డొనేషన్ల పేరుతో అడ్మిషన్లు తీసుకుంటున్న మాస్టర్ మైండ్ స్కూల్ యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది లేకుంటే పాఠశాలను ముట్టడిస్తామని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్, పట్టణ నాయకులు శ్రీకాంత్ ,సాయిలు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ల తాళాలను ఎంపీడీవోకు అందజేసిన కార్యదర్శులు



**నార్సింగి జూన్ 12 జనం సాక్షి**

రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్యదర్శుల జేఏసీ పిలుపు మేరకు మండల పరిధి గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయం లో గ్రామ పంచాయితీ ట్రాక్టర్ల తాళాలను స్థానిక ఎంపీడీవో ఆనంద్‌కు అప్పగించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ లో చెత్త సేకరణ కోసం గత ప్రభుత్వ హయాం లో కొనుగోలు చేసిన ట్రాక్టర్లు నేడు పంచాయతీలకు భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల కొరత ఉన్నందున ట్రాక్టర్ల నిర్వహణ భారంగా మారిందని, గ్రామ పంచాయతీ లకు నిధుల కేటాయింపు లేక పోవడంతో అప్పులు తెచ్చి కాలం వెల్లదీయవలసి వస్తుందని వాపోయారు. వాటికి అవుతున్న ఖర్చుల వలన అప్పు లలో కూరుకు పోతున్నామని, ట్రాక్టర్ల లో డీజిల్ నింపి నడిపే పరిస్థితిలో లేమని, ఆర్థిక భారాన్ని మోయడం తమ వల్ల కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు అంజి రెడ్డి, యాదగిరి, వినోద్, రాజు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా


**- చేర్యాల మున్సిఫ్ కోర్టు జడ్జి బి.రేవతి**

**చేర్యాల జూన్ 12 (జనంసాక్షి) :** మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా విధించినట్లు చేర్యాల కోర్టు జడ్జి బి.రేవతి తెలిపారు. గురువారం చేర్యాల కోర్టులో హాజరు పరచగా చేర్యాల మండలానికి సంబంధించిన 48 మంది మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడిపిన నేరస్తులకు చొప్పున మొత్తం రూ. 80,500 జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరిత్యా నేరమని, కఠిన శిక్షలు ఉంటాయని వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య : డిఇఒ







**అల్లాదుర్గం జూన్ 12 (జనంసాక్షి )**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన అందుతుందని జిల్లా విద్యాదికారి రాధకిషన్ అన్నారు. గురువారం నాడు ముస్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో డిఇఒ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు ,నోట్ బుక్స్,రెండు జతల బట్టలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తు తల్లి దండ్రులకు బారం కాకుండా గుణాత్మక విద్య నందిస్తుందని దీనిని తల్లి దండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రుల సమావేశానికి విచ్చేసిన మంత్ర పౌండేషన్ వారు,తల్లి దండ్రుల సమావేశ నిర్వాణ పై సంతృప్తి వ్యక్తం చేస్తూ తల్లిదం డ్రులకు సూచనలు చేశారు. పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు. నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు రమేశ్, ఎం ఈ ఓ,ధనుంజయ గౌడ్, కాంప్లెక్స్ ఎచ్ ,ఎం, లక్ష్మణ్ , పంచాయతీ కార్యదర్శి నాగరాజు. అంగన్వాడి కార్యకర్తలు ఏ,ఏ ,పి, సి,చైర్మెన్ ఇప్ప రాధిక ఉపాధ్యాయులు సంజీవయ్య , జనార్ధన్, దీన, అంజనేయులు, అరుణ, రాజ రత్నం, రుక్మిణి, సంతోష్, శ్రీకాంత్, క్రాంతి, రాధిక దేవానంద్ యాదయ్య. దుర్గయ్య, సరిత, బహిరన్ దిబ్బ , ముస్లా పూర్, ముస్లాపూర్ తండాల విద్యార్థుల తల్లి దండ్రులు, పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలందరూ పాఠశాలలోనే ఉండాలి

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్**

**మెదక్ జిల్లా బ్యూరో, జూన్ 12 ( జనం సాక్షి):**

బడిఈడు పిల్లలందరూ పాఠశాలలోనే ఉండాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ అన్నారు. పాఠశాల పునర్ ప్రారంభం రోజు బడిబాటలో భాగంగా గురువారం హవేలీ ఘనపూర్ ఘనపూర్ మండల పరిధిలోని పీఎంశ్రీ జడ్పిహెచ్ఎస్ కూచన్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడారు. నూతన విద్యా సంవత్సర ప్రారంభ రోజు కూచన్ పల్లి ఉన్నత పాఠశాలకు రావడం చాలా ఆనందకరంగా ఉందని అన్నారు. కొంతమంది విద్యార్థులు అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా అడ్మిషన్ పొందారు. మెదక్ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాచారం మధుమోహన్, మధుమోహన్ మాట్లాడారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**- విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ**

**- గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య**

**రాయి కోడు జూన్ 12, (జనం సాక్షి)**

విద్యార్థి విద్యార్థులందరూ ప్రతినిత్యం పాఠశాలకు వచ్చి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని సింగీతం రాయిపల్లి ఖర్చల్ ఇందూర్ పాఠశాలలో నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా చదువుల తల్లి అయిన సరస్వతి మాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అంజయ్య మాట్లాడుతూ కర్చల్ పాఠశాలలో చాలామంది విద్యార్థులను అడ్మిషన్లు చేసుకోవడం పట్ల హెచ్ఎం నర్సింలును ఆయన అభినందించారు. తాను కూడా రాయికోడు జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకొని ఎంపీపీగా జడ్పిటిసిగా న్యాయవాదిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎన్నికయ్యానని గుర్తు చేశారు. తనకు రాజకీయంగా గుర్తింపు ఇచ్చిన గ్రామం కర్చల్, రాయిపల్లి గ్రామాలని గుర్తు చేశారు. పాఠశాలల విద్యాభివృద్ధికి మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎనలేని కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకలను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల పిజి హెచ్ఎం నర్సింలు ఆధ్వర్యంలో అతిథు లందరికీ శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. తధానంతరం ఇందూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో షరీఫ్ ఎంఈఓ మానేయ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ, నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, వీరభద్ర, దేవాల య కమిటీ చైర్మన్ సతీష్, కులకర్ణి వైస్ చైర్మన్ భీమన్న, మాజీ ఎంపీటీసీలు బాబు కుమార్ మహంకాళి జి విట్టల్ నాయకులు శివకుమార్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడిలోనే అన్ని సౌకర్యాలు

**- చేర్యాల ఎంఈఓ రచ్చ కిష్టయ్య**

**- విద్యార్థులకు నోటుబుక్స్, పాఠ్యపుస్తకాలు పంపిణీ**

**చేర్యాల, జూన్ 12 (జనంసాక్షి)**

: ప్రభుత్వ బడిలోనే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు నాణ్యమైన విద్య లభిస్తుందని చేర్యాల ఎంఈఓ రచ్చ కిష్టయ్య అన్నారు. చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఒక జత స్కూల్ డ్రెస్ లు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో పాటు అర్హత కలిగిన ఉపాధ్యాయులచే విద్య బోధన లభిస్తుందన్నారు. విశాలమైన తరగతి గదులు పౌష్టికమైన ఆహారం అందిస్తుందని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు టి. వెంకటేశ్వర్లు, టీ.కనకయ్య, కే. వేణుగోపాల్, సి.అచ్చుతేందర్,టీ. తుకరాం, ఎం. శ్రీనివాస్, శ్యామల, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ స్వరూప, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పూలతో స్వాగతం..పుస్తకాలు అందజేత

**పాపన్నపేట,జూన్ 12(జనంసాక్షి):**

పాపన్నపేట మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు గురువారం పున:ప్రారంభ మయ్యాయి.పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినూత్నంగా ఉపాధ్యాయుల బృందం విద్యార్థులకు గులాబీ పూలతో స్వాగతం పలికారు.అనంతరం పాఠ్య,రాత పుస్తకాలు వారికి అందజేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు, మహేశ్వర్,ఉపాధ్యాయులు మంగ నర్సింలు,నాగరాజు,అంజాగౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ బడిని కాపాడుకోవాలి : డీఈవో

**పాపన్నపేట,జూన్ 12(జనంసాక్షి):**

విద్యార్థుల తల్లితండ్రులు గ్రామంలోని ప్రభుత్వ బడిని ఆదరించి కాపాడుకోవాలని మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్ వ్యాఖ్యానించారు. గురువారం గాజులగూడెం ప్రాథమిక పాఠశాల పున:ప్రారంభం సందర్భంగా పాల్గొన్నారు.ఆవరణలో మొక్కలు నాటి,విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు.

ఈసందర్భంగా డీఈవో మాట్లాడారు.ప్రభుత్వ బడీలో విద్యార్థులకు ఉన్నత మైన విద్యార్హత కల్గిన ఉపాధ్యాయులచే విద్యా బోధన ఉంటుందన్నారు.ప్రభుత్వం పిల్లలకు పాఠ్య,రాత పుస్తకాలు,దుస్తులు ఉచితంగా ఇస్తున్నట్లు వివరించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగితే రెట్టింపు ఉత్సాహంతో ఉపాధ్యాయులు పనిచేస్తారన్నారు. ఇందులో భాగంగా ఎంఈవో ప్రతాప్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సాయిసిరి,రవీందర్ రెడ్డి,వేణుగోపాల్,సాయిలు చారీ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అంజు మల్లేశం, ఏడుపాయల దేవస్థాన మాజీ చైర్మన్ బాలాగౌడ్ ఉన్నారు.





# శాస్త్ర సాంకేతికను రైతుకు అందుబాటులోకి తేవడమే వ్యవసాయ పరిశోధనల లక్ష్యం

**- ఐ సి ఆర్ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్ మీరా**



**కొల్చారం, జూన్ 12 (జనం సాక్షి):**
వ్యవసాయ పరిశోధనలు కేవలం పరిశోధనా సంస్థలకే కాకుండా రైతు సోదరుల ముంగిట్లోకి తీసుకొని పోయి, శాస్త్ర సాంకేతికతను రైతుకు అందుబాటులోకి తేవడమే ప్రభుత్వ లక్ష్యమని ఐ సి ఏ ఆర్ డైరెక్టర్ డాక్టర్. షేక్ .ఎన్. మీరా అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని సంగాయిపేటలో మంజీరా ఉత్పత్తిదారుల రైతు సంఘం ఆధ్వర్యంలో "వికసిత్ కృషి సంకల్ప అబియాన్" కార్యక్రమంలో భాగంగా గురువారం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సందర్శించి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ ఎన్ మీరా మాట్లాడారు. పలు అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం రైతు సంఘం అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, ఇక్రిశాట్ డైరెక్టర్ డాక్టర్ వి. కే. సింగ్ మాట్లాడారు. నెలల్లో సేంద్రియ కార్బనాన్ని పెంపొందిస్తూ నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ మంచి దిగుబడులు సాధించాలని వివరించారు. భారతీయ వరి పరిశోధన సంస్థ నుండి డాక్టర్ మహేందర్ కుమార్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ వరిలో కలుపు, పోషక యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి సురేష్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ కిషన్ కుమార్ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్, వివిధ కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు పాల్గొనారు. అలాగే కృషి విజ్ఞాన కేంద్ర, సీనియర్ సైంటిస్ట్, హెడ్ డా.యస్.డి.నల్కర్, డా.యన్.ప్రతాప్ రెడ్డి, పి.రవి కుమార్, డి.ఎ.వో వినయ్ విన్సెంట్, యం.ఎ.వో. శ్వేత, ఏఈఓ రాజశేఖర్ , కోరమాండల్ ప్రతినిధి శ్యామ్ సుందర్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు వెంకటరాంరెడ్డి, సీఈఓ కుమార్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, కొల్చారం మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు అల్లు మల్లారెడ్డి, సి డి సి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సంజీవరెడ్డి, బాలకృష్ణారెడ్డి, కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, ఏ ఈ ఓ లు, రైతులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- కాంగ్రెస్ నాయకులు దేవన్న గారి శేఖర్**

**కొల్చారం, జూన్ 12 (జనం సాక్షి):**
బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కొల్చారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవన్న గారి శేఖర్, గంగసాని మహేష్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కొల్చారం గ్రామానికి మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని, ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో, ఆవుల రాజిరెడ్డి సహకారంతో మండలంలో అన్ని గ్రామాలలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయి అన్నారు. అంతేకాకుండా అభివృద్ధి పనులు కూడా జోరుగా సాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆశన్న గారి శ్రీశైలం, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు అక్రమ్, కాంగ్రెస్ నాయకులు బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# భాష్యం మధు సూదనాచార్యులను పరామర్శించిన ఇఫ్కోమాజీ డైరెక్టర్

**మెదక్, జూన్ 12 (జనం సాక్షి):**
మెదక్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం ఆలయ పూజారి భాష్యం మధు సూదనాచార్యులు ఇటీవల మోకాలు శాస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఇఫ్కోమాజీ డైరెక్టర్ యం. దేవేందర్ రెడ్డి గురువారం భాష్యం మధుసూదనాచార్యులు ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి, ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట కోదండ రామాలయం చైర్మన్ బండ నరేందర్, నాయకులు లింగ రెడ్డి,సాదిక్ అలీ, కసాపురం. మధు, రంజిత్ నాయక్, లడ్డు నాయక్ తదితరులు ఉన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీరామ్**



**నార్సింగి జూన్ 12 జనం సాక్షి**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రికార్డులను, పరిసరాలను, మందుల నిల్వలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం లో అందుతున్న వైద్య సేవల పై ఆసుపత్రి కి వచ్చిన రోగుల తో ఆరా తీశారు. ప్రాథమిక అరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బంది తో సీజనల్ వ్యాధుల నివారణ పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల లోని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ వర్షా కాలంలో ప్రబలే వ్యాధుల నుంచి ప్రజలను రక్షించేందుకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, చికిత్స కోసం వచ్చిన వారికి ముందు జాగ్రత్తగా రక్త నమూనాలను సేకరించి ఆర్.డీ.టీ పరీక్షలు నిర్వహించి, తదనుగుణంగా మందులను పంపిణీ చేయాలని అన్నారు. గ్రామాలు, పట్టణ కేంద్రంలోని ఇళ్లలో ఐ.ఆర్.ఎస్ పిచికారీ చేయించడం, ఇంటి ఆవరణ లో ఉన్న కుండీలు, టైర్లు, కూలర్ల లో నీటి నిలువలు లేకుండా ప్రతి శుక్రవారం డ్రై డే ను పాటించి దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతీ రోజు చికిత్స కోసం వచ్చిన రోజువారి రోగుల వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏ.ఒ డాక్టర్ హరిప్రసాద్, కోట, మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రేఖ, డాక్టర్ వైశాలి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అనాధ మృతదేహానికి అంత్యక్రియలు



**సంగారెడ్డి, జూన్ 12 (జనం సాక్షి)**
ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం అనాధ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండిఆర్ ఫౌండేషన్ చైర్మన్ దేవేందర్ రాజు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధ మృతదేహాలకు ఫౌండేషన్ నిర్వాహకులు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో రెండు రోజులుగా పడివున్న ఓ వ్యక్తిని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారని, విచారణలో ఆ వ్యక్తి బిక్షాటన చేస్తూ జీవించేవాడిగా గుర్తించారన్నారు. వెంటనే అతడిని స్థానిక పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పోస్ట్‌మార్టం అనంతరం అతనికి అంత్యక్రియలు నిర్వహించాల్సి వచ్చిందన్నారు. ఎండిఆర్ ఫౌండేషన్ కార్యాలయాన్ని సంప్రదించగా చనిపోయిన వ్యక్తికి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించినట్టు తెలిపారు. ఎన్నో అనాధ శవాలకు నిరంతరం అంత్యక్రియలు నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ చైర్మన్ దేవేందర్ రాజు తెలిపారు.

# పేదల పాలిట వరం సీఎంఆర్ ఎఫ్ పథకం

**- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్**

**కొల్చారం, జూన్ 12 (జనం సాక్షి):**
పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ పథకం వరమని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్ అన్నారు. కొల్చారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామానికి చెందిన సాలె దుర్గారం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ముత్యం గారి మేఘమాల, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంతోష్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సీఎంఆర్ ఎఫ్ ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు రూ.



1,50,000/- ఎల్ఓసి మంజూరు అయింది. గురువారం నర్సాపూర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆ కుటుంబానికి ఎల్ఓసిని అందజేశారు.

# ప్రమాదభరితంగా మారిన విద్యుత్ తీగలు

**జడ్చర్ల, జూన్ 12 (జనం సాక్షి):**
జడ్చర్ల మున్సిపాలిటీ 10వ వార్డు పరిధిలోని శ్రీ పోచమ్మ దేవాలయం వెనకాల బాలాజీ నగర్ కాలనీలో విద్యుత్ స్తంభం తీగలు ప్రమాద భరితంగా మారాయి. బాలాజీ నగర్ కాలనీలో ఉన్న మినీ ట్రాన్స్ ఫార్మర్ నుండి వెళ్తున్న విద్యుత్తు స్తంభం ఒరిగి ప్రమాద బరితంగా మారాయి. విద్యుత్ స్తంభానికి సపోర్ట్ స్తంభం వేయక పోవడంతో గురువారం కురిసిన వర్షానికి అది కాస్త ఒరిగి మరింత ప్రమాద భరితంగా మారి మారి విద్యుత్ తీగలు మనిషికి అందే విధంగా మారాయని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఎద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని, తీగలను సరిచేయాలని, అక్కడే ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు కంచె లేకపోవడంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున కంచె ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.



# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య



**- నాగర్ కర్నూల్ డిఈఓ రమేష్ కుమార్**

**చారకొండ, జూన్ 12 (జనంసాక్షి)** ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాగర్ కర్నూల్ డీఈవో రమేశ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జెడ్పీఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందుతుందనీ, ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు విధుల పట్ల అలసత్వం వహించకుండా సమయపాలన పాటించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. సింగిల్ విండో చైర్మన్ గురు వయ్య గౌడ్, జీహెచ్ఎం భగవా న్ రెడ్డి, ఉపాధ్యా యులు యాదగిరి, కమలాకర్రావు, బాలోజీ, రామకృష్ణ, రాంభీక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యనభ్యసించాలి

**- ఎంఈఓ ఆంజనేయులు**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యనభ్యసించాలని ఎంఈఓ ఆంజనేయులు అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారము నాడు ఉదయం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యను విద్యార్థులకు బోధించబడుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా బోధించబడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ప్రైవేటు పాఠశాలకు వెళ్ళుచున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. విద్యార్థులపై వెచ్చించే ఫీజులను వారి వారి ఉన్నత తరగతులకు ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై అవగాహన కల్పించారు. అంతకుముందు ఎంఈఓ కార్యాలయము నుండి బ్యానర్‌తో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ శేఖర్ రెడ్డి, విజయ్, దేవేంద్రప్ప, భీమ్సేన్, నగేష్, శ్రీనివాస్, వెంకట్ రాములు, ఆనందం, రామకృష్ణ, హన్మంతు, పీడీ కతలప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ పాఠశాల పునః ప్రారంభం



**జడ్చర్ల, జూన్ 12 (జనం సాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాలలో గురువారం గాయత్రీ యజ్ఞం నిర్వహించి పాఠశాలను పునః ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా నూతన విద్యా సంవత్సరానికి అనుమతి పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల కార్యదర్శి పెండ్యాల నరసింహ స్వామి, జిల్లా కమిటీ సభ్యులు నోముల కృష్ణయ్య, ప్రధాన ఆచార్యులు గోస్కె మహేష్, పాఠశాల మాతాజీలు, పోషకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ గ్రానైట్ తవ్వకాల అనుమతులు వెంటనే రద్దు చేయాలి

**- శిరసనగండ్ల రైతులు మైనింగ్ ఏడికి వినతి**

**చారకొండ, జూన్ 12 (జనంసాక్షి)**
మండల పరిధిలోని శిరసనగండ్ల శివారులో 182 సర్వే నెంబర్‌లో చేపడుతున్న బ్లాక్ గ్రానైట్ మైనింగ్ తవ్వకాల అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం నాగర్ కర్నూల్ మైనింగ్ ఏడికి శిరసనగండ్ల రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బ్లాక్ గ్రానైట్ తవ్వకాల వల్ల తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని, దీంతో పరిసర ప్రాంతాల్లో సాగు చేస్తున్న పంటలు తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.



## ఇరిగేషన్ సిబ్బందిపై ఇటుక బట్టీల నిర్వాహకుల దాడి

**శివ్వంపేట జూన్ 12 జనంసాక్షి:**
ఇరిగేషన్ సిబ్బందిపై ఇటుక బట్టీల అక్రమ నిర్వహణదారులు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈనెల 4న నర్సాపూర్ ఇరిగేషన్ ఏఈ మణి భూషణ్ కు నర్సాపూర్ మండల పరిధిలోని తూజల్ పూర్ దామెర చెరువులో రాత్రిపూట అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని సమాచారం వచ్చింది. దీంతో ఆయన అక్రమ మట్టి తవ్వకాలను ఆపాలని, ఇరిగేషన్ లాస్కర్లకు సమాచారం ఇచ్చారు. ఇరిగేషన్ సిబ్బంది ఈనెల 5న రాత్రి 9 గంటలకు ఆ చెరువు వద్దకు చేరుకొని, చెరువులో మట్టి తవ్వకాలు జరిపి, ఆ మట్టిని అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని శివ్వంపేట మండల పరిధిలోని లింగోజిగూడ వద్ద ఆపివేశారు. దీంతో కోపోద్రిక్తులైన అక్రమ ఇటుక బట్టీల నిర్వాహకులు తమ అనుచరులతో కలిసి లస్కర్లపై దాడి చేశారని నర్సాపూర్ ఇరిగేషన్ ఏఈ గురువారం శివ్వంపేట ఏఎస్ఐ కీ ఫిర్యాదు చేయగా, దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఏఎస్ఐ సాయిలు తెలిపారు. ఇదిలా ఉండగా అక్రమ ఇటుక బట్టీల నిర్వాహకులు విచ్చలవిడిగా హల్‌చల్ చేస్తూ, సుమారు 15 నుంచి 20 మంది ఇరిగేషన్ సిబ్బందిపై దాడి చేసినట్లు తెలుస్తోంది. సిబ్బందిపై దాడి చేయడమే కాకుండా వారి సెల్ ఫోన్లు, ఐడి కార్డులు గుంజుకొని , ఎవడికి చెప్పకుంటారో చెప్పుకోండి, ఇక్కడికి ఎవడు వస్తాడో వాడిని, ట్రాక్టర్లతో తొక్కించి చంపేస్తాం అంటూ హెచ్చరించినట్లు తెలిసింది.

## పాముకాటుకు గురై యువకుడు మృతి

**మల్దకల్ జూన్ 12 (జనంసాక్షి)**
మల్దకల్ మండలం అడవి రావులచెరువు గ్రామంలో ఈనెల10వ తేదీన మృతుడు నాగరాజు (20) నేతివానిపల్లిగ్రామ శివారులోని వ్యవసాయ పొలం దగ్గర గుడిసెలో పండుకొని ఉండగా పాముకాటుకు గురయ్యాడు. చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ 11 వ తేదీ రాత్రి మృతి చెందాడు. గురువారం తండ్రి పెద్ద కిష్టన్న ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు.





## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- తహసిల్దార్ సరస్వతి**

**సదాశివపేట జూన్ 12 (జనం సాక్షి)**
భూభారతి చట్టం అమల్లో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని తహసిల్దార్ సరస్వతి సూచించారు. గురువారం సదాశివపేట మండలంలోని బొబ్బిలిగామా గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం తహసిల్దార్ సరస్వతి మాట్లాడుతూ రైతులు భూములకు సంబంధించిన సమస్యలు రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్క రించుకునే అవకాశం ఉంటుందన్నారు. భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకొని పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే సామాజిక అభివృద్ధి సాధ్యం

**- ప్రధానోపాధ్యాయులు గార్లపాటి పాండు**



**లింగాల, జూన్ 12 (జనం సాక్షి)**
విద్య ద్వారానే సామాజిక అభివృద్ధి సాధ్యమని ప్రధానోపాధ్యాయులు గార్లపాటి పాండు అన్నారు. గురువారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో 2025-2026 అకాడమిక్ పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సరస్వతి పూజ నిర్వహించి నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. అనంతరం 9 మంది నూతన విద్యార్థులను అడ్మిషన్లు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉచిత మెరుగైన విద్య పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గార్లపాటి పాండుతోపాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎన్ చంద్రయ్య, పాఠశాల ఏ ఏ పీ సి చైర్మన్ పలుస నాగమణి ఉపాధ్యాయులు హరికృష్ణ, రేష్మ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఉమా, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండగ వాతావరణంలో పునః ప్రారంభమైన పాఠశాలలు



**నాగర్ కర్నూల్ ఆర్సీ, జూన్ 12(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృతనిశ్చయంతో పని చేయాలని, విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఆకాంక్షించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం పాఠశాలల పునః ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా పండగ వాతావరణం లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిర్వహించారని, విద్యార్థులను పాఠశాలల్లోకి పూలతో స్వాగతం పలికి ఆహ్వానించారని డిఇఓ తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న 560 ప్రాథమిక పాఠశాలలు,125 ప్రాథమికోన్నత పాఠశాలలు,130 ఉన్నత పాఠశాలలు, 20 కేజీబీవీలు, రెండు మోడల్స్ స్కూల్, ఒక అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, వివిధ గురుకుల పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయని తెలిపారు. తొలి రోజు 100 శాతం ఉపాధ్యాయుల హాజరు శాతం నమోదయిందని, 40 శాతం విద్యార్థులు హాజరయ్యారు.